

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



శనివారం, 31 జూలై 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 82 పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# ఆ పోలీసులను క్షమించేది లేదు

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి-ఆంధ్రనాడు, ఆగష్టు 30**



ముంబై నటి వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అప్పటి పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రతిష్టను మంటగలిపిందన్నారు. తప్పు చేసిన పోలీసులు ఏ స్థాయిలో ఉన్నా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు. మహిళలు, ఆడబిడ్డల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గుడ్లవల్లేరు కళాశాలలో జరిగిన ప్రచారం పట్ల అంతా భయాందోళనలకు గురయ్యారని సీఎం చెప్పారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. అందరి సమక్షంలోనే ఇప్పటి వరకూ హాస్టల్ మొత్తం చేసిన తనిఖీ చేపట్టామని.. ఈ తనిఖీల్లో ఎలాంటి పరికరాలు లభించలేదన్నారు. అయినా దర్యాప్తు ఆపబోమని.. సమగ్ర విచారణ కొనసాగుతుందని సీఎం తెలిపారు. కొన్ని ప్రచారాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా, ధైర్యంగా ఉండాలన్నారు. తప్పు చేసిన ఎవరినీ తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వైసీపీని వీడుతున్న వారి విషయంలో సీఎం చంద్రబాబు ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. వైసీపీలో ఇమడలేక చాలా మంది తమవైపు వస్తామంటున్నారని చెప్పారు. అయితే, అందరినీ కాకుండా.. మంచి వ్యక్తిత్వం ఉన్న వారినే చూసి తీసుకుంటామన్నారు. పార్టీకి, నేతలకు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండానే చేరికలు ఉంటాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. వైసీపీకి రాష్ట్రంలో ఇక భవిష్యత్ లేదని భావిస్తున్న ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా బయటకొస్తున్నారు. వైసీపీకి రాజీనామా చేసి వేరే పార్టీల్లో చేరిపోతున్నారు. ఈ క్రమంలో చాలా మంది టీడీపీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు.

### బాధ్యులెంతటివారైనా వదిలిపెట్టేది లేదు

**- మంత్రి కొల్లు రవీంద్ర**

**గుడ్లవల్లేరు:** హాస్టల్ సీక్రెట్ కెమెరాల ఘటనకు సంబంధించి బాధ్యులు ఎంతటివారైనా సరే వదిలిపెట్టేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతోపాటు, ఎస్పీ గంగాధర్ రావులు కళాశాల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ నిరసన కొనసాగిస్తున్న విద్యార్థులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. విద్యార్థులు మాట్లాడుతూ మంత్రితో తమ ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యంపై తమకు నమ్మకం లేదని, గత మూడు రోజులుగా ఈ సంఘటన తెలిసినప్పటికీ యాజమాన్యం నొక్కి పెడుతూ వచ్చిందన్నారు. ఈ సంఘటన విషయమై తామంతా ఫిర్యాదు చేస్తే వారిపై .

- మిగతా 2లో..

---

## తలవంచి క్షమాపణలు చెబుతున్నా

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



ముంబై: మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్షమాపణలు తెలిపారు. ఛత్రపతి మహారాజ్‌ను తమ దైవంగా భావించే వారు ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురయ్యారని, వారికి తలవంచి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. దైవం కంటే ఏదీ గొప్పది లేదని తెలిపారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా మాల్వాన్‌లో శుక్రవారం పర్యటించిన సందర్భంగా మోదీ మాట్లాడుతూ, క్షమాపణలు చెప్పే నైజం విపక్షాలకు లేకున్నా తాను మాత్రం శివాజీ విగ్రహం కూలిపోయిన ఘటనపై క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. సింధ్‌దుర్గ్ జిల్లాలో గత ఏడాది డిసెంబర్‌లో నేవీ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహం ఆగస్టు 26న కూప్పకూలింది. దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించడంతో పాటు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామాకు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో

- మిగతా 2లో..

---

## అఘాయిత్యాలకు పాల్పడాలంటే భయపడేలా చర్యలుండాలి

**ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల**



**విజయవాడ-సూర్య వాస్తవం:**

ఎవరైనా మళ్లీ అఘాయిత్యాలకు పాల్పడాలంటే భయపడేలా చర్యలుండాలి.. ఒకవేళ అలా చర్యలు తీసుకోకపోతే విద్యార్థినిలతో కలిసి న్యాయపోరాటం చేస్తా' అని గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాల హిడెన్ కెమెరాల ఘటనపై ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాల వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరా ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైఎస్.షర్మిల స్పందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కళాశాలల్లో పర్యవేక్షణ పట్ల యాజమాన్యాల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ అమానవీయ ఘటన

- మిగతా 2లో..

---

## 3 నుంచి విస్తారా ఎయిర్‌లైన్స్ బుకింగ్‌లు బంద్





**హైదరాబాద్-సూర్య వాస్తవం:**

ఎయిరిండియాతో విలీనం నేపథ్యంలో నవంబర్ 11న విస్తారా చివరి విమానం నడవనుంది. సెప్టెంబబర్ 3 నుంచి విస్తారాలో బుకింగ్‌లు నిలిచిపోనున్నాయి. ఇకపై ఎయిరిండియా సైటు నుంచే బుకింగ్స్ జరుగుతాయి. విస్తారాను ఏఐలో విలీనం చేసే ప్రతిపాదిత ఒప్పందంలో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఎయిరిండియాలో 25.1 శాతం వాటాలు కొనుగోలు చేస్తుంది. ఈ విలీన ప్రక్రియ ఈ ఏడాది చివరికి పూర్తయ్యే అవకాశం ఉంది. 2022 నవంబర్‌లో ఈ విలీనాన్ని ప్రకటించారు.

---

## పిఠాపురం ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పసుపు, కుంకుమ, చీర కానుక



- మిగతా 2లో..

---

## పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- భీమిలి కస్తూరిబా స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ**





**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** భీమిలిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాన్ని శుక్రవారం మంత్రి నారా లోకేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. 10వతరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి అక్కడ పాఠ్యాంశాల బోధన, సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. వెలుపల చెప్పులు వదిలి మంత్రి క్లాస్ రూమ్స్ ను సందర్శించారు. క్లాస్ టీచర్లను గౌరవిస్తూ తమ పక్కనే కూర్చొని వివరాలు చెప్పాలని కోరారు. పరీక్షలు ఏ లాంగ్వేజిలో సులభతరంగా ఉన్నాయని అడిగారు. తెలుగులో మాట్లాడటం సులభంగా ఉంటుంది, పరీక్షలు ఇంగ్లీషులోనే రాస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్ బ్లాక్ బోర్డు ఉపయోగకరంగా ఉందా అని ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన రెమిడియల్ క్లాస్ రూమ్ ను మంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. మీ డ్రీమ్స్ ఏమిటి? జీవితంలో ఎటువంటి లక్ష్యాన్ని చేరుకోవాలని అనుకుంటున్నారని ప్రశ్నించిన మంత్రి, ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంటే సాధించేవరకు వదలకూడదని అన్నారు. ఈ స్కూలు నుంచి ఇద్దరు విద్యార్థినులు ఐఐటిలో సీట్లు సాధించడంపై మంత్రి అభినందించారు. విద్యార్థినులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఎపిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడకు సమీపంలోని పద్మనాభం

- మిగతా 2లో..

---


సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## అఘాయిత్యాలకు పాల్పడాలంటే
# భయపడేలా చర్యలుండాలి

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక ఆడబిడ్డ తల్లిగా ఈ ఘటన తనను తీవ్ర భయాందోళనకు గురిచేసిందన్నారు. చదువు, సంస్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు పిల్లలకు ఏం నేర్పుతున్నాయోనన్న ఆలోచనలో పడేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే.. వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే మరో నిదర్శనమని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాసుల కక్కుర్తి తప్ప.. భద్రతా ప్రమాణాలను యాజమాన్యాలు గాలికొదిలేశారనే దానికి ఈ ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. దీనిపై సాధారణ విచారణ కాదు.. ఫాస్ట్రాక్ విచారణ జరగాలన్నారు. తక్షణమే ఉన్నతస్థాయి కమిటీ వేయాలని కోరారు. సీనియర్ ఐపీఎస్ అధికారులతో విచారణ జరిపించాలన్నారు. బాత్ రూముల్లో కెమెరాలు పెట్టిందెవరో వెంటనే తేల్చాలని, ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిందేనన్నారు. మరోసారి ఇలాంటివి చేయాలంటేనే భయపడేలా చర్యలు ఉండాలని అన్నారు. బాత్ రూముల్లో రికార్డ్ అయిన ఏ వీడియో కూడా బయటకు రాకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వారంలోపు బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే కళాశాలకు వెళ్తానని, విద్యార్థినులు కోరుకున్న న్యాయం జరిగే వరకు వారి పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని షర్మిల పేర్కొన్నారు.

## పిఠాపురం ఆడపడుచులకు పవన్ కళ్యాణ్
# పసుపు, కుంకుమ, చీర కానుక



(మొదటిపేజీ తరువాయి)

**పిఠాపురం-సూర్య వాస్తవం:** శ్రావణ మాసం చివరి శుక్రవారం పిఠాపురంలోని శక్తిపీఠం శ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులకు స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఖర్చులతో పంపిన పసుపు, కుంకుమ, చీరలు అందచేశారు. పవన్ కళ్యాణ్ తరఫున ఆయన వదిన, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మజ,, శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులందరికీ పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందజేశారు. పద్మజ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, బొట్టు పెట్టి మరీ సారె అందచేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. పిఠాపురం ఆడపడుచులతో కలసి పద్మజ వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాల నేపథ్యంలో ఉదయం 5 గంటల నుంచే పురుహూతిక అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. వందాలాదిగా తరలివచ్చి భక్తి శ్రద్దలతో వ్రతమాచరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మూడు బ్యాచులుగా వ్రతాలు నిర్వహించే విధంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తలవంచి క్షమాపణలు
# చెబుతున్నా

(మొదటిపేజీ తరువాయి)

మహారాష్ట్రలో మోదీ శుక్రవారం పర్యటించారు. "మాకు ఛత్రపతి శివాజీ అంటే కేవలం ఒక పేరు కాదు, దైవం. మా దైవానికి తలవంచి క్షమాపణ చెప్పుకుంటున్నాను. మాకు భిన్నమైన విలువలు ఉన్నాయి. ఈ గడ్డలో లో పుట్టిన భరతమాత పుత్రుడు వీర సావార్కర్‌ను నిరంతరం అవమానించే కొందరి వ్యక్తుల తరహాలో మేము ఉండం. వాళ్లు క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా లేరు. కోర్టులకు వెళ్లేందుకు, పోరాడేందుకే సిద్ధంగా ఉంటారు" అని విపక్షాల తీరును మోదీ ఎండగట్టారు. కాగా, మహారాష్ట్ర పర్యటనలో భాగంగా పాల్ఘార్‌లోని వాద్వాన్ పోర్ట్‌కు మోదీ శంకుస్థాపన చేశారు. రూ.76,000 కోట్లతో ఈ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా రూ.1,560 కోట్ల విలువైన 218 ఫిషరీస్ ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు.

## 'వనం-మనం' అందరి బాధ్యత



**హిందూపురం టౌన్-సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలోని రహమత్ పురం ప్రధాన రహదారి నందు వనం-మనం కార్యక్రమం భాగంగా మొక్కలు నాటు కార్యక్రమంలో 15 వ వార్డ్ కౌన్సిలర్ షాజియాబాను డాక్టర్ భాష మున్సిపల్ అధికారులు అల్ అమీన్ స్కూల్ కరస్పాండెంట్ రియాజ్ , స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలను
# ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కెజిబివి స్కూలులో స్టూడెంట్- టీచర్ మెటీరియల్, స్టోరీ టెల్లర్, మైండ్ గేమ్స్ తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా 352 స్కూళ్లకు పంపుతున్నామని చెప్పారు. ఇప్పటివరకు పాఠ్యాంశాలకు సంబంధించి 2వేల వీడియోలు తయారుచేశామని తెలిపారు. తర్వాత ఇన్నొవేషన్ క్లాస్ రూమ్ ను మంత్రి సందర్శించారు. అక్కడ భారత రక్షణ పరికరాలకు సంబంధించిన చిత్రాలను విద్యార్థినులు ప్రదర్శించారు. ఆయా పరికరాల విశిష్టత ఏమిటని విద్యార్థినులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఇక్కడ మంచి లైబ్రరీ ఏర్పాటు చేశారంటూ సంతృప్తి వ్యక్తంచేశారు. రెడ్డీ ల్యాబ్స్ వారు అందజేసిన కెమికల్స్ ను పరిశీలించారు. అవి ఏమేరకు ఉపయోగకరంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. లోకల్ ఫర్ వోకల్ పేరుతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను మంత్రి లోకేష్ సందర్శించారు. స్థానిక ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని విద్యార్థినులు తెలిపారు. కెజిబివిలో బోధనా పద్ధతులు, సౌకర్యాలను ప్రిన్సిపాల్ కుమారి గంగ మంత్రికి వివరించారు. విద్యార్థినులతో కలిసి మంత్రి లోకేష్ ఫోటో దిగారు.

చివరిగా స్కూలు డార్మెటరీని మంత్రి లోకేష్ సందర్శించారు. అక్కడ సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. టాయ్ లెట్స్ ను పరిశీలించారు. విద్యార్థినులు సమస్యలు చెబుతూ తమకు ల్యాబ్ కెమికల్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్లేగ్రౌండ్ చిన్నదిగా ఉందని, పెద్ద ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలన్నారు. స్కూలుకు వచ్చే అప్రోచ్ రోడ్డు సరిగా లేదు, రహదారి సౌకర్యం కల్పించాలి. డార్మెటరీలో బెడ్స్ లేక ఇబ్బంది పడుతున్నాం. హెల్త్ కిట్స్ అందించాలి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆట్యా-పాట్యాలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్నాం. సౌకర్యాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తాం. క్రికెట్ లో గుజరాత్ వెళ్లి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నామని విద్యార్థినులు చెప్పగా, మంత్రి లోకేష్ వారిని అభినందించారు. ఇకపై రాష్ట్రంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్, స్పోర్ట్స్ మీట్, సైన్స్ ఫేర్ నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థినులకు అవసరమైన క్రీడా పరికరాల కిట్స్ కూడా అందజేస్తామని తెలిపారు. భీమిలి కస్తూరిబా స్కూలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేస్తాం. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

**విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి**

ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాల మెరుగుదల, సౌకర్యాల కల్పనలో విద్యా కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని మంత్రి లోకేష్ కోరారు. భీమిలి కెజిబివి స్కూలు విద్యాకమిటీ సభ్యులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్కూళ్లను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం, విద్యాకమిటీలు ఏర్పాటుచేసింది పెత్తనం చేయడానికి కాదు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యత పెంచాలి. అన్ని సమస్యలు ఒకేరోజు పరిష్కారం కావు. పాఠశాలల్లో టాయ్ లెట్స్ నిర్వహణ బాధ్యత మీదేనని చెప్పారు. ప్రత్యేకమైన యాప్ ద్వారా విద్యాకమిటీల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ను కూడా ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆయా స్కూళ్ల ర్యాంకింగ్స్ ను ఆన్ లైన్ పెడతాం. మన ప్రభుత్వంలో ఏదీ దాపరికం ఉండదు. అన్నీ పారదర్శకంగానే ఉంటాయని అన్నారు. విద్యాకమిటీలు, టీచర్లు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనిచేయాలి. పెండింగ్ లో ఉన్న ఆయాల జీతాలు, కెమికల్ బిల్స్ చెల్లిస్తామని చెప్పారు. విద్యాకమిటీ చైర్మన్ చందవరపు కుమార్ మాట్లాడుతూ భీమిలి కెజిబివి స్కూలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేయాలి. విద్యార్థినులకు కాస్మొటిక్స్ చార్జీలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి ఇక్కడ స్కూలుకు ప్రహరీ ఏర్పాటుచేయాలని విన్నవించారు.

# ఆ పోలీసులను క్షమించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు ఉంటాయంటూ కళాశాల యాజమాన్యం బెదిరించిందని విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. తమకు ఎట్టి పరిస్థితుల్లోనైనా న్యాయం జరగాలని అంతవరకు కళాశాలకు వెళ్ళబోమని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ %% ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని, బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని భరోసానిచ్చారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ గాని, కళాశాల యాజమాన్యం పైన గాని క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడేవారు ఎవరైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి విద్యార్థులకు హామీ ఇచ్చారు



# వేగం.. పారదర్శకత లక్ష్యంగా పాలన

## ఖనిజ వనరుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ-సూర్యవాస్తవం:** ఇబ్రహీంపట్నంలోని డీఎంజీ కార్యాలయానికి తొలిసారిగా ఆ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగాడీఎంజీ కార్యాలయ అధికారులు, సిబ్బంది మంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా మంత్రి పలకరించి వివరాలు తెలుసుకున్నారు. మైనింగ్ శాఖ యొక్క ప్రాధాన్యత, సిబ్బంది ప్రాముఖ్యతను ప్రశంసించారు. రాష్ట్రానికి ఆదాయం వచ్చే శాఖల్లో మైనింగ్ శాఖ అత్యంత ముఖ్యమైనదని, అలాంటి శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధిలో పూర్తి భాగమేనన్నారు. వ్యవస్థలన్నీ పారదర్శకంగా ఉండాలనేదే ముఖ్య మంత్రి చంద్రబాబు అభిమతమని మంత్రి రవీంద్ర పేరొన్నారు. పరిశ్రమలు, ఆదాయం, ఉద్యోగ కల్పనలో మైనింగ్ శాఖ ముందుందని చెప్పారు. గత ఐదేళ్లలో మైనింగ్ శాఖను అధ్వాన్నంగా తయారు చేశారని అసహనం వ్యక్తం చేశారు.దాన్ని ప్రక్షాళన చేసే దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు. గతంలో చేసిన తప్పిదాలు, పొరపాట్లు పునరావృతం కాకూడదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని, మెరుగుపర్చాలని ప్రయత్నిస్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు.

భవిష్యత్తును నిర్దేశించే సోలార్ వ్యవస్థను మొత్తాన్ని మన క్వార్జ్ శాశించబోతోందన్నారు. మన దగ్గరున్న విలువైన సహజ వనరుల్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగిద్దామన్నారు. ప్రజలు కల్పించిన గొప్ప విజయాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగిద్దామన్నారు.

మన ప్రభుత్వంపై ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారని, ఐదేళ్లుగా పడిన కష్టాల నుండి బయటపడ్డామని ప్రజలు భావిస్తున్నందున రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చి ప్రజా విశ్వాసం పొందాలనన్నారు. మన శాఖకు అనుబంధంగా ఉండే పరిశ్రమల్ని కాపాడుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. తాజాగా కేంద్ర మంత్రి ఆధ్వర్యంలోనూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. క్రిటికల్ మైన్స్ విషయంలో గ్లోబల్ టెండర్స్ కి కూడా కేంద్రం నుండి సహకారం ఉందని తెలిపారు. సముద్ర తీరంలో ఉండే వనరుల్ని వెలికి తీసేలా ప్రత్యేక వ్యవస్థ అవసరమన్నారు. సిలికాలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలతో పరిశ్రమలు అవస్థలు పడుతున్నాయని ఆవేదన చెందారు. త్వరలోనే మెరుగైన విధానాన్ని ప్రజల ముందుకు తీసుకు రాబోతున్నామని మంత్రి ప్రకటించారు.

మైనింగ్ శాఖను ఏ విధంగా హస్తగతం చేసుకున్నారో ప్రజలంతా చూశారన్నారు. సలహాలు, సూచనలతో వచ్చే వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అవసరమైతే ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేసి వ్యవస్థను బాగు చేసుకుందాన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మాంగనీస్ సమస్య పరిష్కరించామన్నారు. ఇసుక దోపిడీతో భవన నిర్మాణ రంగం మొత్తం కుదేలైందన్నారు. లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు, ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ప్రతి ఒక్కరికీ ఇసుక ఉచితంగా అందించాలని ప్రభుత్వం తపిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. విజనరీ పాలనలో రాష్ట్రాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లబోతున్నామని స్పష్టం చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# పొంచి ఉన్న కాలుష్య ముప్పు

కాలుష్యాన్ని నియంత్రించుకోలేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరెస్ హెచ్చరించారు. వాతావర్ణ మార్పుల కారణంగా సముద్రం మానవాళిని ముంచేయడానికి సిద్ధంగా ఉందని ఆయన అంటున్నారు. ముఖ్యంగా పసిఫిక్ మహా సముద్ర ప్రాంతానికి ఈ ముప్పు ఎక్కువగా పొంచి ఉందని అంటున్నారు. టోంగా లో జరుగుతున్న పసిఫిక్ ఐలండ్ ఫోరమ్ లీడర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ విషయాలను వెల్లడించారు. పెరుగుతున్న సముద్ర మట్టాలు మన జనావాసాలను చేరుకుని ముంచెత్తుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి రెండు ప్రత్యేక నివేదికలు విడుదల చేసింది. ఈ నివేదికల ప్రకారం పసిఫిక్ నైరుతి ప్రాంతం ప్రధానంగా మూడు సమస్యలను ఎదుర్కొంటోందని తెలుస్తోంది. పెరుగుతున్న సముద్ర నీటి మట్టాలు, సముద్రపు నీటిలో పెరుగుతున్న ఆమ్లీకరణ (ఎసిడిటీ), సముద్రపు నీటిలో పెరుగుతున్న వేడి అనే ఈ మూడు సమస్యలని 'స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ ఇన్ ది సౌత్ వెస్ట్ పసిఫిక్' నివేదిక తెలిపింది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల ఏర్పడే కర్బన ఉద్గారాల కారణంగా భూగోళం మండిపోతోందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమస్యకు ప్రధాన కారణమని, ఈ వేడి ప్రభావం సముద్రాలపై పడిందని అని గ్యుటెరెస్ తన ప్రసంగంలో చెప్పారు. 'మార్పుని ఎదుర్కొందాం' అనే నినాదంతో సమావేశాలు మొదలయ్యాయి. కాగా ఈ కార్యక్రమం ప్రారంభం రోజున ఆడిటోరియంలోకి వరద నీరు పోటెత్తింది. భూకంపం కారణంగా స్థానికంగా కొన్ని ప్రాంతాలు ఖాళీ చేయాల్సి వచ్చింది. దీన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామనేదానికి ఇదే ఉదాహరణ అని, ఎలాంటి అననుకూల పరిస్తితులనైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని గ్యుటెరెస్ పిలుపునిచ్చారు. సమద్ర మట్టాల పెరుగుదలపై ఐక్యరాజ్య సమితి యాక్షన్ టీమ్ ఒక నివేదిక విడుదల చేసింది. గత 3వేల ఏళ్లతో పోలిస్తే ప్రపంచ సముద్ర మట్టాల సగటు ఇంతకు ముందెన్నడు లేనివిధంగా పెరుగుతోందని పేర్కొంది. గత 3 వేల ఏళ్లతో పోల్చితే సముద్ర నీటి మట్టాలు గణనీయంగా పెరుగుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గడిచిన మూడు దశాబ్దాలలో సముద్ర నీటి మట్టం 9.4 సెంటీమీటర్లు పెరగ్గా, పసిఫిక్ ప్రాంతంలో మాత్ర 15 సెంటీమీటర్లు పెరగడం ఆందోళనకు గురిచేస్తోంది. ఆస్ట్రేలియా, అయోటెరోవా వంటి దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. సెక్రటరీ జనరల్ గ్యుటెరిస్ అధ్యక్షతన జరిగిన ఈ పసిఫిక్ ఐలాండ్స్ ఫోరమ్ లీడర్స్ మీటింగ్‌లో ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ తోపాటు మరో 18 పసిఫిక్ దీవుల నాయకులు హాజరయ్యారు. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడానికి బదులుగా గ్యాస్ వెలికితీత, వినియోగాలను 2050 వరకు లేదా ఆపైన కూడా కొనసాగిస్తామని ఈ ఏడాది మొదట్లో ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ చెప్పారు. దీంతో ఈ సమావేశానికి హాజరైన పసిఫిక్ దీవుల అధినేతలంతా ఆస్ట్రేలియాను ఏకాకిని చేశారు. భూతాపాన్ని 1.5 డిగ్రీలు తగ్గించాలన్న 2015 నాటి పారిస్ ఒప్పందానికి ప్రపంచ దేశాలన్నీ కట్టుబడి ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలు తగ్గిస్తేనే గ్రీన్‌ల్యాండ్, అంటార్కిటిక్ మంచు పొరలు కూలిపోవడాన్ని ఆపగల అవకాశాలు సజీవంగా ఉంటాయని గ్యుటెరిస్ అభిప్రాయపడ్డారు. ఇటు ఆంధ్రలోనూ..సాధారణంగా ప్రకృతి విలయాలు సంభవించినప్పుడు అంటే భూకంపాలు, సునామీ వంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు సముద్రం వెనక్కు వెళ్లడమో లేదంటే ముందుకు రావడమో జరుగుతూ ఉంటాయి విశాఖ పట్నంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం ఆర్కే బీచ్‌లో సముద్రం వెనక్కి వెళ్లింది. విశాఖ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్కే బీచ్. ప్రతి రోజూ వేలాది మంది సందర్శకులు, పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారు. అయితే తాజాగా ఇక్కడ ఓ అద్భుత దృశ్యం కనిపించింది. దాదాపు 400 మీటర్ల దూరం సముద్రంలోని నీళ్లు వెనక్కు వెళ్లాయి. సముద్రం లోపలికి వెళ్లడంతో రాళ్లు, శిలలు బయటపడ్డాయి.సముద్రంలోన నీరు మీటర్ల మేర వెనక్కు వెళ్లిందని తెలిసి ఈ వార్త దావనంలా వైజాగ్ మొత్తం నిమిషాల్లో వ్యాపించింది. గతంలో అంటే ఈ ఏడాది జనవరిలోనూ సముద్రం వెనక్కు వెళ్లింది. అయితే ఇలా సముద్రం వెనక్కు జరగడంపై నిపుణులు విశ్లేషించారు. చంద్రుడు, సూర్యుని గురుత్వాకర్షణ శక్తి వల్లే సముద్రంలో ఆటుపోట్లు ఉంటాయని, అప్పుడు సముద్ర జల్లాల్లో పెరుగుదల, తగ్గుదల ఉంటుందని చెబుతున్నారు. అలాగే సముద్రంలో జరిగే అనేక పరిణామాల వల్ల కూడా ఇలాంటి పరిణామాలు ఏర్పడతాయని చెబుతున్నారు. దీని వల్ల సముద్రంలో నీరు వెనక్కు జరుగుతుందని అంటున్నారు.సూర్యుడితో పోలిస్తే చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి అధికంగా ఉంటుందని.. భూమికి దగ్గరగా ఉండటమే ఇందుకు కారణమంటున్నారు. ఈ ఆటుపోట్లకు చంద్రుడని చెబుతున్నారు. వీటికి అలలు కూడా ఓ కారణమంటున్నారు. సముద్రం వెనక్కు వెళ్లడానికి మరో రీజన్ కూడా ఉంటున్నారు. సముద్రం ఉపరితలంపై నీటికణం పైకి చేరినప్పుడు కాస్త నెమ్మదించిన సమయంలో గురుత్వాకర్షణ శక్తి దానిని వెనక్కి లాగుతుంది. దీంతో పైకి వచ్చి నీటి కణం తిరిగి దాని అసలు స్థానానికి చేరుకుంటుంది. ఈ కారణంగానే సముద్రపు నీరు ఒడ్డుకు వచ్చి.. ఆ తర్వాత వెనక్కి నెట్టబడుతుందని మరికొంతమంది నిపుణులు చెప్తున్నారు. అయితే ఇలా సముద్రం వెనక్కు వెళుతున్నప్పుడు పర్యాటకులు కాస్త అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అలలు వెంట పరిగెత్తడం చేయరాదని, సముద్ర తీర ప్రాంతాన్ని దూరం నుండే ఎంజాయ్ చేయాలని, దగ్గరకు వెళ్లకూడదని సూచిస్తున్నారు.

# హైడ్రాకు స్పెషల్ పవర్స్

**హైదరాబాద్-సూర్య వాస్తవం:** అభివృద్ధి జరగాలంటే కేవలం మనిషులే బాగుపడితే సరిపోదు. చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడుకుంటూ వెళ్లాలి. దాన్ని పట్టించుకోకపోతే ప్రకృతి రిటర్న్ గిఫ్ట్ ఏదో ఒక రూపంలో కచ్చితంగా ఇచ్చి తీరుతుంది. ఇటీవలి కాలంలో రెగ్యులర్ గా చూస్తున్న కరువు, వరదలు, భూతాపమే ఇందుకు ఉదాహరణ. సహజ వనరులు బాగుండాలి. అప్పుడే అందరం బాగుంటాం అన్నది గతంలో ఏ ప్రభుత్వాలూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ప్రకృతి వనరులను కాపాడడానికి ఏకంగా హైడ్రా అన్న వ్యవస్థ సీఎం రేవంత్ ఆలోచనల నుంచి తొలిసారిగా వచ్చింది. జనం స్పందన కూడా అంతకు మించి వస్తోంది. కంప్లైంట్స్ రోజురోజుకూ పెరుగుతుండడంతో హైడ్రా పోలీస్ స్టేషన్, త్వరలోనే చట్టం కూడా తెచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.అవును హైడ్రాకు హైపవర్స్ రాబోతున్నాయి. పెద్ద లక్ష్యంతో మొదలైన ఈ వ్యవస్థకు ఇప్పుడు బలం విపరీతంగా పెరిగింది. జనం నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. బడాబాబులు షేక్ అయ్యేలా సీన్ మారింది. ఎవరు అడ్డొచ్చినా వినే పరిస్థితిలో హైడ్రా బుల్డోజర్ లేదు. నోటీసులు ఇవ్వడం పాత పద్ధతి, అక్రమమని తేలితే చాలు కూల్చడమే హైడ్రా పని. అవును ఇలాంటి వ్యవస్థ ఇదే తొలిసారి. పార్టీలకు అతీతంగా పవర్ చూపిస్తోంది. సాధారణంగా అధికారంలో ఉన్న వారైతే ఒకలా ట్రీట్ మెంట్, ప్రత్యర్థి పార్టీలైతే మరోలా ట్రీట్ మెంట్ ఉంటుంది. దీంతో ఒకర్ని వదిలేసి ఇంకొకరిపై చర్యలు తీసుకుంటే అసలు లక్ష్యమే నీరుగారిపోతుంది. గతంలో ఇలా పర్యావరణ పరిక్షణ కోసం, జల వనరుల సంరక్షణ కోసం వ్యవస్థలు ఏర్పాటైనా ఆశించిన లక్ష్యం నెరవేరలేదు. సో ఇప్పుడు కథ మార్చాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. అన్నిటి మాదిరిగానే హైడ్రాను పెడితే ఎలాంటి ఉపయోగం లేదని ముందుగానే డిసైడ్ అయ్యారు. అందుకే కాస్త కఠినంగా ఉండైనా సరే అనుకున్న లక్ష్యం దిశగా హైడ్రాను నడిపిస్తున్నారు. మిత్రులైనా, ప్రత్యర్థి పార్టీల నేతలైనా ఒకటే ట్రీట్ మెంట్ ఉంటోంది.కాబట్టి ఇప్పుడు హైడ్రాకు పని చాలా పెరిగింది. మొదట్లో ఒకట్రెండు ఫిర్యాదుల నుంచి ఆ తర్వాత పదుల సంఖ్యలోకి పెరిగాయి. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వందలాది కంప్లైంట్స్ వస్తున్నాయి. వాటిలో ప్రాధాన్యతా క్రమంలో హైడ్రా డీల్ చేస్తోంది. చెరువును చెరపట్టిన వారి భరతం పడుతోంది. హైడ్రా బుల్డోజర్ సిటీలో ఏ మూలకైనా వెళ్లేలా ఈ సంస్థకు ఇకపై సరికొత్త పవర్స్ రాబోతున్నాయి. అనుకుంటే ఏదైనా చేసేలా అధికారాలు రాబోతున్నాయి. ఇప్పటిదాకా ఎఫ్టీఎల్ పరిధిలోని నిర్మాణాలను కూలుస్తూ ఆక్రమణదారులకు దడ పుట్టిస్తున్న హైడ్రా.. ఇలాంటి వాటికి పర్మిషన్లు ఇచ్చిన అధికారులైనా నజర్ పెట్టింది. అంతర్గతంగా విజిలెన్స్ విచారణ కూడా కొనసాగుతోంది. సో కథ చాలా దూరం వెళ్లేలా కనిపిస్తోంది.ప్రస్తుతం బుద్ధభవన్‌లోని ఆఫీసులో హైడ్రా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. చెరువుల ఆక్రమణలపై పెద్దసంఖ్యలో వస్తున్న ఫిర్యాదులను పరిశీలించేందుకు ఇప్పటికే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని



నిర్ణయించిన హైడ్రా, ఆ పోలీస్ స్టేషన్‌ను బుద్ధభవన్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే డిప్యుటేషన్‌పై 259 మంది పోలీసు సిబ్బందిని కోరగా, ఆ సంఖ్య మరింతగా పెరుగుతుందంటున్నారు. మరోవైపు ఇప్పటివరకు కూల్చివేతలకు సంబంధించి ఆక్రమణదారులపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో హైడ్రా కేసులు నమోదు చేసేందుకు రెడీ అయింది. అలాగే అక్రమ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఇచ్చిన అధికారులపైనా అంతర్గతంగా విజిలెన్స్ విచారణ కొనసాగిస్తోంది. హైడ్రా ఆఫీసుకు అన్ని పార్టీల నుంచి తాకిడి రోజురోజుకు పెరుగుతోంది.మొదట పదుల సంఖ్యలో వచ్చిన కంప్లైంట్స్ కాస్తా హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి పెరుగుతున్నాయి. వాటన్నింటిని స్వీకరిస్తున్న సిబ్బంది, ఆ వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్తున్నారు. అందులో వేగంగా చర్యలు తీసుకోవాల్సిన వాటిపై రంగనాథ్ ఫోకస్ పెడుతున్నారు. అన్ని కోణాల్లో పరిశీలించాకే రంగంలోకి దిగుతున్నారు. మరోవైపు కంప్లైంట్స్ ఇచ్చే వారి సంఖ్య పెరగడంతో హైడ్రా ఆఫీస్ దగ్గర పోలీసుల బందోబస్తు పెంచారు. సో జనం నుంచి ఊహించనంతగా రెస్పాన్స్ వస్తుండడంతో హైడ్రా బుల్డోజర్ స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే హైడ్రా చట్టం కూడా తెచ్చేలా రెడీ అవుతోంది ప్రభుత్వం. హైడ్రా పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేశాక.. ప్రజలు నేరుగా అక్కడికే వెళ్లి అక్రమ నిర్మాణాలపై కంప్లైంట్స్ ఇచ్చేలా ఏర్పాటు చేయబోతున్నారు.నిజానికి చెరువుల ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఉండకూడదు. కానీ జరిగిపోయాయి. ఎందుకంటే అక్రమంగా పర్మిషన్లు ఇవ్వడం, తప్పుడు సర్వే నెంబర్లు చూపి పర్మిషన్ల కోసం అప్లై చేసుకున్న వారి వ్యవహారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం ఇవన్నీ జరిగాయి. ఇంకొందరు పైసల కక్కుర్తితో రాజీ పడి పర్మిషన్లు ఇచ్చేశారు. అయితే ఇన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలను బుల్డోజర్ తో నేలమట్టం చేస్తున్న హైడ్రా.. ఇకపై అక్రమ పర్మిషన్లు ఇచ్చిన ఆఫీసర్లపైనా లెన్స్ పెట్టింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై హైడ్రా పోలీస్ స్టేషన్ చర్యలు తీసుకుంటుందంటున్నారు రంగనాథ్. ఇప్పటివరకు జరిగిన విచారణలో కొంతమంది అవినీతి అధికారులను హైడ్రా గుర్తించింది కూడా. అవినీతి అధికారులపై త్వరలోనే కేసు నమోదు చేసి విచారణ చేస్తామనీ అంటున్నారు. సో పర్మిషన్లు ఇచ్చేశాం.. మాకేం సంబంధం లేదు అనే వారికి చుక్కలు చూపించబోతున్నారు. చెప్పాలంటే భవిష్యత్ లో ఇలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా శాశ్వత పరిష్కారం చూపబోతున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్స్ చేసి అమ్మిన వారిపైనా చర్యలకు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో బయట ఉన్న చెరువులను కాపాడడమే లక్ష్యంగా హైడ్రా స్పీడ్ పెంచుతోంది. ప్రస్తుతం కొందరి విద్యాసంస్థలు చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న విషయం హైడ్రా దృష్టికి వచ్చింది. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన విద్యాసంస్థల వ్యవహారంపై హైడ్రాకు ఇప్పటికే కంప్లైంట్స్ వచ్చాయి. ఇలా చెరువుల పరిధిలో పదుల సంఖ్యలో కాలేజీలు ఉన్నాయి. అయితే ఇక్కడ విద్యాసంస్థ ఎవరిదన్నది కాదు.. విద్యార్థుల భవిష్యత్ కూడా ఆలోచించి నిర్ణయం తీసుకునేందుకు హైడ్రా నిర్ణయం తీసుకోబోతోంది. ఎఫ్టీఎల్ పరిధిలోని ఫాతిమా, మల్లారెడ్డి వంటి కాలేజీలకు సమయం ఇస్తామని రంగనాథ్ అంటున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలోపు సీన్ మారిపోవాలంటున్నారు. అంతేకాదు పార్టీలకు అతీతంగా తమ చర్యలు ఉంటాయని, ధర్మ సత్రమైనా ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తామంటున్నారు. హైడ్రా నోటీసులు ఇవ్వదు, కూల్చడమే అన్న పాయింట్ చుట్టూ కథ నడుస్తోంది.ఇకపై చెరువుల పరిధిలో అక్రమ పర్మిషన్లు ఇవ్వాలన్నా భయపడేలా హైడ్రా చర్యలు ఉండబోతున్నాయి. అలాంటి వాటి జోలికి వెళ్లకుండా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫోటోలు, వీడియోలు తీశాకే, సర్వే నెంబర్ నిర్ధారించుకున్న తర్వాతే నిర్మాణాలు అనుమతులు ఇచ్చేలా వ్యవస్థ మార్చబోతున్నారు. తప్పుడు సర్వేనెంబర్లు ఇచ్చినా, వాటిని క్రాస్ చెక్ చేసుకోకుండా అనుమతులు ఇచ్చే వారిపైనా ఇకపై కేసులు, కఠిన చర్యలు ఉండబోతున్నాయి. పర్యావరణ హితమే లక్ష్యంగా హైడ్రా యాక్షన్ ప్లాన్ మరింతగా పెరిగే అవకాశం ఉంది.

# నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలి

## విద్యార్థులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే రాము

**గుడివాడ-సూర్య వాస్తవం:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటనలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై స్పందించారు. కళాశాలలో విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్న ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. దయచేసి విద్యార్థులు



అపోహలను నమ్మవద్దని, ఆధారాలు లేని విషయాలను ప్రచారం చేయవద్దంటూ ఎమ్మెల్యే రాము సూచించారు. ఎటువంటి వివక్షత లేకుండా గుడ్లవల్లేరు ఘటనపై దర్యాప్తు జరుగుతుందని, విద్యార్థినీ, విద్యార్థులెవరు ఆందోళన చెందవద్దనీ ,విద్యార్థి లోకానికి తాను అన్ని వేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా విద్యార్థులకు భరోసా ఇచ్చారు. తప్పు జరిగిందని ఆధారాలతో ఋజువైతే ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు.

# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలి

**- జిల్లాలోని 35 హైరిస్క్ పరిశ్రమలను 50 రోజుల్లోగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలి**
**- జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశంలో.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి - సూర్య వాస్తవం: ఎంఎస్ఎంఈ 1989 యాక్ట్ నిబంధనల మేరకు జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీసీ హాలులో.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ ద్వారా పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ కేటగిరీ లో ఉన్న పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రత కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ మేరకు జిల్లా నందలి గుర్తించిన 35 హై రిస్క్ పరిశ్రమలలో నిర్దేశించిన 6 పారామీటర్ల మేరకు భద్రతా ప్రమాణాలను పరిశీలించి, 50 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని అధికారుల బృందాన్ని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలు సరిగాలేని పరిశ్రమల అంశంలో తక్షణం తీసుకో వాల్సిన చర్యలపై కూడా నివేదిక సమర్పించాలన్నారు.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండల పరిధిలోని ఓ పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో... రాష్ట్రంలో అన్ని పరిశ్రమల్లో భద్రతా చర్యలు మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో మొత్తం రిజిస్టర్డ్ ఫ్యాక్టరీలు, అందులో పని చేస్తున్న కార్మికులు అందరికీ విధి నిర్వహణలో భద్రత కల్పించే దృష్ట్యా.. అన్ని ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హానికర పదార్థాల ఉత్పతులు, వినియోగం జరిగే పరిశ్రమలను.. వాటి తీవ్రతను బట్టి కేటగిరీలుగా విభజించి వాటిలో తరచూ భద్రతా చర్యలు తనిఖీలు నిర్వహించేలా జిల్లాలో ప్రధానంగా ఏమర్జెన్సీ బేస్డ్ రెస్క్యూ సర్వీసెస్ అవసరం అయిన 35 ఫ్యాక్టరీలను గుర్తించడం జరిగిందన్నారు.

ఎంఎస్ఎంఈ యాక్ట్ ప్రకారం ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక చిన్న మానవ తప్పిదం వల్ల.. కార్మికుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం రాకూడదని హెచ్చరించారు. ప్రతి 45 రోజులకు ఒకసారి భద్రతా చర్యల అమలుపై తనిఖీలు నిర్వహించాలన్నారు.

మెటీరియల్ సేఫ్టీ డేటా షీట్ నిర్వహణపై.. ఆపద మిత్రలు పరిశ్రమల పరిసరాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో.. తరచుగా మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. ముందుగా రెడ్ కేటగిరీ పరిశ్రమల్లో తనిఖీలను చేయాలని, ప్రమాదాల నివారణకు ప్రోటోకాల్ ప్రకారం ఏయే భద్రతా చర్యలు తీసుకోవాలో చెక్ లిస్ట్ తయారు చేసి, అన్ని పరిశ్రమల యాజమాన్యాలకు పంపాలని జిల్లా ఫ్యాక్టరీస్ పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో ముందుగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో అమోనియా వాడే పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే కెమికల్ ఫ్యాక్టరీలు, ఒక హెచ్పీసీఎల్ స్టోరేజ్, మరొక పెద్ద స్టోరేజ్ ఇండస్ట్రీ ఉందన్నారు. అయితే జిల్లాలో ఇప్పటివరకు తీవ్రమైన ప్రమాదాలు ఏవి జరగలేదని పేర్కొన్నారు. అనుకోని చిన్న చిన్న ప్రమాదాలు 20 దాకా ఉన్నాయని, మరికొంత తీవ్రత ఉన్నవి 4 సంఘటనలు ఉన్నట్లు పేర్కొన్నారు. పరిశ్ర మల్లో అనుకోని అగ్ని ప్రమాదాలు, ఇతరత్రా సంఘటనలు ఏర్పడినప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయంలో అవగాహన కల్పించేందుకు నేడు సమావేశం నిర్వహించడం జరిగిందని కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లాలోని వివిధ కేటగిరీలకు చెందిన పరిశ్రమల్లో హైరిస్క్, మీడియం రిస్క్, లోరిస్క్.. ఫ్యాకరీలలో అమలవుతున్న ఆన్ సైట్, ఇన్ సైట్ సేఫ్టీ మెజర్స్ గురించి, పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, చేపట్టాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమల యజమానులకు క్షుణ్ణంగా వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, డిటీసీ భరత్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులు, జిల్లాలోని అన్ని పరిశ్రమల యజమానులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

## విష ప్రచారాలతో ఉక్కు మనిషి
# ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయడం ఎవ్వరి తరం కాదు

- వైసిపీ నుండి మార్పులను ప్రోత్సహించడం ద్వారా వైసిపీని దెబ్బ తీయాలనుకోవడం పగటి కలే.
- జగన్ జన ప్రభంజనాన్ని అడ్డుకోవడం పచ్చ మీడియాకు సాధ్యమా..!
- వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం ఎద్దేవా



మైదుకూరు - సూర్య వాస్తవం
రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతి నిధులు, వైసిపీ అగ్ర నేతలు,తెదేపా, భాజపా, జనసేన కూటమిలోకి వలసలు వెళ్తున్నారని, కూటమి నేతలు గేట్లు తెరిస్తే వైసిపీ ఏమి మిగలదని, ఆ పార్టీని మూసుకోవాల్సి వస్తుందని పచ్చ మీడియా, కూటమి నేతలు అసందర్భ ప్రేలాపణలు, విష ప్రచారాలతో ఉక్కు మనిషి వైసిపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని దెబ్బ తీయాలనుకోవడం ఆకాశానికి నిచ్చన వేయడం లాంటిదే అని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఎద్దేవా చేశారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి శుక్ర వారం సాయంత్రం వారి స్వగృహంలో రెడ్యం విలే కరులతో మాట్లాడుతూ..రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి, మేడా రాఘునాథ్ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్ర బోస్, అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఎం. వి. రామ చంద్రా రెడ్డి లాంటి ప్రజా ప్రతినిధులు తమ జీవితాంతం వై. ఎస్. జగన్ తోనే.. వైసిపీ తోనే అని చెప్పడం చూసాక నైనా పచ్చ మీడియాకు కను విప్పు కలగాలని ఆయన హితవు పలికారు. కేవలం డబ్బులతో, తాయిలాలతో, అధికార దర్పం తో వైసిపీ నుండి పార్టీ మార్పులను ప్రోత్సహించి, వైసిపి ని దెబ్బ తీయాలనుకోవడం పగటి కలేనన్నారు. వైసిపీ అధికారం కోల్పోయి అతి తక్కువ సమయం అయినప్పటికి జగన్ ఎక్కడకు వెళ్లినా జనం ప్రభంజనంలా తరలి వస్తూ..బ్రహ్మ రధం పడుతుంటే గ్లోబల్స్ ప్రచారాలతో వాటిని అడ్డు కోవడం పచ్చ మీడియాకు సాధ్యమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వైసిపీ నుండి కొందరు రాజ్య సభ సభ్యులను, ఎమ్మెల్సీ లను, నేతలను కూటమి నేతలు ప్రోత్సహించి చేర్చు కోవడం ద్వారా వైసిపీ ని దెబ్బ తీయాలను కోవడం ఆకాశం పైకి ఉమ్మి వేయడం లాంటిదే నని రెడ్యం విశ్లేసించారు. ఈ కార్యక్రమం వైసిపీ మండలం నేత రెడ్యం నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే మానవాళికి మనుగడ

**- శాసన సభ్యులు అరవ శ్రీధర్**



రైల్వే కోడూరు -సూర్యవాస్తవం, ఆగష్టు 30: మానవాళి మనుగడకు చెట్లే అత్యంత ప్రాణపదమని రైల్వే కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్ అన్నారు. శుక్రవారం తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వన మహో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో మొక్కలను పెంచే విధానాన్ని పాటించాలని అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజక వర్గంలో జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అటవీ శాఖకు సంబంధించిన అధికారులు తప్పక చెట్లు నాటే విధానాన్ని కొనసాగించాలని, చెట్ల ద్వారానే మానవాళికి ఎంతో ప్రాణ వాయువు లభిస్తుందని అన్నారు. వాతా వరణానికి చెట్లు ఎంత పెంచితే అంత మంచిదని వర్షాలు పడి మానవాళిలో వాతా వరణ కాలుష్యాన్ని దాదాపు నివారించవచ్చని ఆయన అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో విప్లవాత్మకంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ముఖ్యంగా అటవీ శాఖ అధికారులు అడిగిన వారికి తప్పక చెట్లు అందజేస్తారని అన్నారు. అనంతరం అటవీ శాఖకు సంబంధించిన అధికారులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను పూలమాలలతోనూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రేపు జాబ్ మేళా

ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:
సప్తగిరి ఎంటర్ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 ఆదివారం నెహ్రూ రోడ్‌లోని ఆదిత్య స్కూల్ దగ్గర వున్న శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజీ నందు ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల నిరుద్యోగుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నా మని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు వైయస్సార్ కడప జిల్లా కొప్పర్రు లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ సిపి ప్లస్ ఐల్ డిక్షాన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ నందు పనిచేయుటకు మహిళలకు, పురుషులకు ఇంటర్వ్యూలు జరుగుచున్నవని వివరించారు. సిసి కెమెరాల తయారీ విభాగంలో పని చేయుటకు 10, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బిటెక్ పూర్తయిన 19 నుండి 32 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఇంటర్వ్యూలో పాల్గొ నాలని సూచించారు. ఎంపికైన వారికి 12000 నుండి 17300 జీతం, అటెండెన్స్ బోనస్ 1000, భోజనం మరియు బస్సు ఉచితమని, పీఎఫ్, ఈ ఎస్ఐ అందిస్తారని వివరించారు. ఇంట ర్వ్యూలో పాల్గొనే వారు ఆధార్ కార్డు, మార్క్ లిస్ట్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తో రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 93474 96510, 8340909643, 96520 05757, 6303657270 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నేడు లబ్ధిదారుల
# ఇంటి వద్దనే పింఛను పంపిణీ

**- జిల్లాలో 2,70,543 మంది లబ్ధిదారులకు సుమారు రూ.114.12 కోట్లు పంపిణీ : కలెక్టర్**



చిత్తూరు, సూర్యా వాస్తవం, ఆగస్ట్ 30: ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే సెప్టెంబర్ నెల పింఛన్లను ఈ నెల 31న పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల 31 జిల్లాలో 2,70,543 మంది లబ్దిదారులకు సుమారు రూ.114.12 కోట్లు పంపిణీ చేయనున్నట్లు, లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ల పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఉదయం 6గంటల నుండి పింఛన్ పంపిణీ ప్రారంభిం చాలని అధికారులకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31న వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని, ఏదేని కారణంగా మిగిలి పోయిన వారికి సెప్టెంబర్ 2వ తేదీన మాత్రమే పంపిణి చేయాలని,. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం -సూర్య వాస్తవం, ఆగస్టు 30 : కుప్పం డిపోలో నూతన బస్సు సర్వీసులను టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కుప్పం ఆర్టిసి డిపోలో కుప్పం-తిరుపతి నూతనంగా రెండు బస్సు సర్వీసులను పూజా కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నంలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ స్వయంగా బస్సు నడి పారు. ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసులను అందు బాటులోకి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్ పెంచలయ్య, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ
# మొక్కలను నాటి సంరక్షించాలి

**- పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలి**
**- పోతు గుంట రమేష్ నాయుడు**



రాజంపేటటౌన్ -సూర్యవాస్తవం: రాజంపేటలోని వనవిహారం స్థలంలో రాజంపేట ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్ర వారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్న వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకున్నప్పుడే పర్యావరణ సమతుల్యం కాపాడిన వారం అవుతామని లేకపోతే తీవ్రమైన ఎండలు అతివృష్టి అనావృష్టి ఎదురుకోవాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరు కూడా వారి ఇంటి దగ్గర కానీ మైదానాల్లో కానీ చెట్లు నాటి సంరక్షించుకోవాలని ప్రభుత్వం వైపు నుండి ఇలాంటి వనమహోత్సవం ఏర్పాటు చేయడం కూడా మంచి శుభ పరిణామములు రాజంపేట ప్రజలకు ఈ వన విహార కేంద్రం ఎంతో ఆహ్లాదకరంగా రాబోవు రోజుల్లో ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పి నాగరాజు టిడిపి నాయకులు జగన్మోహన్రాజు శుభవార్త సుబ్రహ్మణ్యం గీతాంజలి ఎస్వి రమణ జనసేన నాయకులు శ్రీనివాసరాజు బిజెపి నాయకులు ఎంఈఓ రఘునాథరాజు ఇతర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఒక్కరి చేత ఒక మొక్క నటించారు.

## సాహిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్



మైదుకూరు- సూర్య వాస్తవం: మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మండలం సాహిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, సాయిరాం రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల పర్యావరణ పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుధాకర్, రాజేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని పకృతి పర్యావరణాన్ని రక్షించాలని తెలిపారు.

## పిహెచ్ఎన్ కూకటి విజయమ్మ సేవలు ఆదర్శనీయం



నార్పల –సూర్యవాస్తవం : నార్పల మండలం పరిధిలోని బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్సు( పిహెచ్ఎన్) ఉద్యోగ భాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కూకటి విజయమ్మ సేవలు ఆదర్శనీ యమని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం బి.పప్పురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూకటి విజయమ్మకు వైద్య అధికారులు సిబ్బంది పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి వైద్యులు రవి శంకర్ మాట్లాడుతూ పిహెచెన్ విజయమ్మ సేవలను కొనియా డుతూ వృత్తిలో ఆమె అంకిత భావాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుత సిబ్బందికి ఆమె ఆదర్శ ప్రాయమన్నారు. స్థానిక వైద్యాధి కారులు మహేంద్ర నాథ్, హజీరలు మాట్లాడుతూ వృత్తి పట్ల ఆమె నిబద్ధతను కొనియాడారు. వైద్య ఆరోగ్యశాఖలో వివిధ ప్రాథమిక కేంద్రాలలో 38 సంవత్సరాలుగా పని చేస్తు ఎన్నో పదోన్న తులు పొంది ఇక్కడకు పబ్లిక్ హెల్త్ నర్సుగా వచ్చి ఆమె సేవలు అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది నార్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఎంపిహెచ్ఈఓలు మల్లిఖార్జున, మునాఫ్, కిరణ్ కుమార్, శివ కుమార్, ఎన్జిఓ ఉమెన్ ఛైర్‌పర్సన్ జమీలా బేగం, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆశా కార్యకర్తలు, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులతో టెలికాన్ఫిరెన్స్



పెద్దవడుగూరు – సూర్యవాస్తవం : రిలయన్స్ ఫౌండేషన్, జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఈశ్వరపల్లె, కొత్తపేట వేరుశనగ రైతులకు మల్టి లొకేషన్ ఆడియో కాన్ఫిరెన్స్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ ఆకుముడత పురుగు విత్తిన 15 రోజుల నుండి ఆశిస్తుంది. ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఉంటాయి. వాటి లోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల కలిగిన పిల్ల పురుగులు ఉంటాయి. ఇవి 2,3 ఆకులను కలిపి వాటిలో ఉండి, పచ్చదనాన్ని తినివేయడం వలన ఆకులన్నీ ఎండి, కాలినట్లు కనబడతాయి నివారణ: ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు పెట్టి రెక్కల పురుగు ఉనికిని, ఉధృతిని గమనించాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేక క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లేదా వేపనూనె 5 మి.లీ. లేక నోవాల్యూరాన్ 1.0 మి.లీ. లేక క్లోరిఫైరిఫాస్ 2.0 మి. లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో శాత్రవేత్తలు రిలయన్స్ ఫౌండేషన్ జోనల్ మేనేజర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన డియంహెచ్ఓ డా.ఈ బి దేవి



అనంతపురం వైద్యం– సూర్యవాస్తవం : హరిత ఆంధ్ర ప్రదేశ్ – వనం మనం. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆవరణంలో ప్లాంటేషన్ ప్రోగ్రాం. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబిదేవి, ఇతర అధికారులతో పాటు కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ఆ మొక్క సంరక్షణ కూడా స్వీకరించి మహా వృక్షాలు కావడానికి బాధ్యత తీసుకోవాలని తద్వారా హరిత అనంత, హరిత ఆంధ్రప్రదేశ్ కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణంలో మొక్కలు నాటాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు ఆదేశాలు జారి చేసినట్లు డిఎం అండ్‌హెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికా రులు డాక్టర్ సుజాత, డాక్టర్ అనుపమ, కార్యాలయ పరి పాలన అధికారి గిరిజా మనోహర్ రావు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, ఆఫీస్ సూపరిండెంట్స్ విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్ కుమార్,పవన్, కమలాకర్ రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర జయంతిన జననీరాజనం

- పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- కుటుంబ సభ్యులతో పాటు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు
- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, విరాళాలు





అనంతపురం – సూర్య వాస్తవం: మాజీ మంత్రి, టీడీపీ నేత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు అనంత పురం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రామగిరి మండలం వెంకటా పురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులతో కలసి పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తర లిరావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపిం చారు. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లా డుతూ రవి చనిపోయి ఇన్నేళ్లు అయినా ప్రజలు మాత్రం ఆయన్ని గుండెల్లో పెట్టుకున్నాం న్నారు. ప్రతి జయంతి, వర్ధంతికి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమా నాన్ని చాటు కుంటున్నా రన్నారు. రవి ఆశయాలను శ్రీరామ్ కొనసాగి స్తారని సునీత అన్నారు. అలాగే రాప్తాడు, ధర్మవరం నియో జకవర్గాలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. రవి చేపట్టిన సేవా కార్యక్రమాలు భవిష్యత్ లో కూడా కొనసాగుతాయని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు..

### పరిటాల జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు విరాళాలు

పరిటాల జయంతి సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పరిటాల రవీంద్ర సోదరి ఉష.. ఘాట్ వద్ద మిఠాయిలు పంపిణీ చేయగా, పరిటాల కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం చేప్టటారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గంగంపల్లి రెసిడెన్సియల్ స్కూల్ సెంటర్ వద్ద గరుత్మంతుని విగ్రహం ప్రారంభించారు. ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థినులకు 580 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ రామమూర్తినాయుడు 50వేల వ్యయంతో బీరువా, త్రాగునీటి ఫ్రిజ్ అందజేశారు. మాజీ ఎంపిపి రంగయ్య సొంత నిధులతో బీరువా, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. వెంకటా పురంలోని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర చేతుల మీదుగా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండల టీడీపీ కన్వీనర్ జింకా సూర్యనారాయణ 50వేలు, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్ 10వేలు, ముకుంద నాయుడు 10వేలు, ధర్మవరం రాయపాటి శివ 5వేలు, గంటాపురం జగ్గ 10వేలు, పాపంపేట రత్నమోహన్ 15వేలు చొప్పున పాఠశాలకు విరాళాలు అందజేశారు. పాపిరెడ్డిపల్లి శంకర్ పెద్ద స్టవ్ లను పాఠశాలకు అందించారు.

## గురుకుల పాఠశాల సీట్లు కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుళాయిస్వామి



అనంతపురం–సూర్య వాస్తవం: అనంతపురం జిల్లా గురుకుల పాఠశాల 2024 25 విద్యా సంవత్సరం సంబంధించి 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 189 అధునపు సీట్లు భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడం మంచి నిర్ణయం అన్నారు దీనివల్ల జిల్లాలో పేద మధ్యతరగతి విద్యార్థులకు మరికొన్ని సీట్లు గురుకుల పాఠశాలలో వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన అదునప సీట్లు భర్తీ చేసుకునేందుకు కేవలం రెండు రోజులు గడువు ఇవ్వడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండు రోజులు గడువులో విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయానికి క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు స్టడీ సర్టిఫికెట్ ఇవన్నీ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది కాబట్టి క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం దాదాపు సచివాల యానికి వెళ్ళినా కూడా నాలుగైదు రోజులు సమయం తీసుకుంటారు స్టడీ సర్టిఫికెట్ కావాలన్నా వారి స్కూల్ కి వెళ్లి తీసుకో రావడానికి కనీసం ఒకరోజు సమయం అయిన పడుతుంది. మామూలుగా చాలా మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలు చదవడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఎక్కువగా మొగ్గు చూపుతారు వారి తల్లితండ్రులకు అంత మాత్రం అవగాహన ఉండదు కావున విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి జిల్లా కలెక్టర్, జిల్లా డిసిఇ, తక్షణమే గురుకులలో అదనపు సీట్లు భర్తీ కోసం విడుదల చేసిన వాటిని దరఖాస్తు పెంచాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి డిమాండ్ చేశారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాటిని బాధ్యతగా పెంచాలి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపు
- రామగిరి మండలంలోని ఎంజేపీ పాఠశాల ఆవరణంలో వన మహోత్సవం

అనంతపురం–సూర్య వాస్తవం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని బాధ్యతగా పెంచాల ని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు నిచ్చారు. రామగిరి మండలం ఎంజేపీ బాలికల పాఠశాలలో డ్వామా మరియు అటవీ శాఖల ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మన ప్రాంతంలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందువలన వర్షాలు కూడా సరిగా కురవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మొక్కలు నాటాల్సిన అవసరం చాలా ఉందని వారు అభిప్రాయపడ్డారు. చాలామంది మొక్కలు నాటడంతో తమ పని అయిపోయిందని భావిస్తారని కానీ... మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.

## శాంతిభద్రతల విషయంలో రాజీపడకండి

- జిల్లా ఎస్పీ పి. జగదీష్



అనంతపురం క్రైం – సూర్య వాస్తవం: సమస్యాత్మక గ్రామాల లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా గట్టిగా పని చేయాలని ... శాంతిభద్రతల విషయం లో రాజీపడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని అనంతపురం రూరల్ సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం, రాప్తాడు, ఇటుకలపల్లి, బుక్కరాయసముద్రం పోలీసు స్టేషన్ లను శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌ల పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్‌ల నిర్వహణ, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించారు. ఈ మూడు పోలీసు స్టేషన్ ల పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత/ సమస్యాత్మక గ్రామాలలోని తాజా పరిస్థి తులపై ఆరా తీశారు. గ్రామాలలో అశాంతి, అలజడులు, సమస్యలకు కారణమయ్యే వారిపై నిరంతర నిఘా వేయా లన్నారు. గట్టిగా పని చేయాలన్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రికార్డులను సమీక్షించారు. కేసులు త్వరి తగతిన పూర్తి చేయాలన్నారు. దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి, నాటు సారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలకు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలలో అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, రాప్తాడు, ఇటుకలపల్లి, బుక్కరాయసముద్రం సి.ఐ లు వెంకట శ్రీహర్ష, హేమంత్ కుమార్, శ్రీధర్, ఎస్సై విజయకుమార్, తదితరులు ఉన్నారు.

# ట్రిపుల్ ఐటీలు కాంగ్రెస్ పాలనలో కళకళ .. నేడు వెలవెల....

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె -సూర్య వాస్తవం :** ట్రిపుల్ ఐటీలు కాంగ్రెస్ పాలనలో కళ కళ లాడేవి. వైకాపా, టిడిపి పాలనలో వెలవెలపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రతిభా వంతులైన విద్యార్ధులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ట్రిపుల్ ఐటి లను స్థాపించింది. కాంగ్రెస్ పాలనలో నిధుల కొరత వుండేది కాదు.మంచి ఫ్యాకల్టీ వుండేది.సీట్లకు విపరీతమైన పోటీ వుండేది. ప్రస్తుతం నిధుల కొరతతో,ఫ్యాకల్టీ కొరతతో ట్రిపుల్ ఐటిలు సతమతమవుతున్నాయి. వీటికి తోడు అపరిశుభ్రత, నాసిరకం ఆహారం. ఇటీవల నూజివీడు ట్రిపుల్ ఐటిలో కలుషిత ఆహారం కారణంగా దాదాపు వెయ్యి మంది విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల పాలు కావడం శోచనీయ మన్నారు. ట్రిపుల్ ఐటిలలో తరచుగా ఆత్మహత్యలు జరుగుచున్నాయనీ ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఐటీల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ర్యాగింగును అరికట్టాలి వృత్తి విద్యా కళాశాలల్లో ర్యాగింగ్ పెను భూతం లా తయారు కావడం శోచనీయమన్నారు అన్నమయ్య జిల్లా, కలికిరీ జే. యెన్ . టి.యూ కళాశాలలో బి టెక్ 2వ సంవత్సరంలో చేరిన కడప జిల్లా,మైదుకూరు మండలానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే విద్యార్థి సీనియర్ల ర్యాగింగ్ కారణంగా పురుగుల మందు తాగి చనిపోవడం బాధాకరమని ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు అర్ధాంతరంగా ముగియడం విషాదకరం. ర్యాగింగ్ నివారణకు ప్రభుత్వం, కాలేజి యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక స్వామి 19వ వార్షికోత్సవ మహోత్సవం





**దువ్వూరు-సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దువ్వూరు లోని కేసీ కెనాల్ గట్టున వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చైతన్య శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు శ్రీ మహాగణపతి, లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీషిరిడి సాయిబాబా స్వాములకు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు హోమము నిర్వహించారు. 11 గంటలకు మహా పూర్ణహుతి, మంగళహారతి, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి శ్రీ మహాగణపతి గ్రామో త్సవం, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని భక్తులందరూ హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూ రం చెల్లించారు. చుట్టుపక్కల గ్రామా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక వాడాలి..!

**- ఎస్ఐ వినోద్ కుమార్**



**దువ్వూరు-సూర్య వాహనం :** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించాలని దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రొద్దుటూరు రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వినోద్ కుమార్ సూచించారు. హెల్మెట్ వాడడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రమాదం నుంచి బయటపడవచ్చు అని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు .అలాగే జాతీయ రహదారిలో రోడ్డుకు ఎడమవైపున ఉన్న చిన్న లైన్లోనే వెళ్లాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు, మోటార్ సైకిల్ లో ఇద్దరు మాత్రమే వెళ్లాలి. మీరు పని మీద బయటకి వచ్చేటప్పుడు మీ ఇంటి వారిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా మోటార్ సైకిల్ నడుపుతూ ఇంటికి వెళ్లాలని సూచించారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**- సయ్యద్ మెహతాజ్ బేగం**



**రైల్వేకోడూరు -సూర్యవాస్తవం:** ఇప్పుడు భారత దేశంలోని అందరి దృష్టి నేటి యువతపైనే. ఆశలు కూడా యువతపైనే. దేశ భవిష్యత్తూ, జాతి భవిష్యత్తూ యువతపైనే చాలా వరకు ఉంది. ప్రస్తుతం భారతీయ సమాజంలోని విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులు ఉన్న ప్రతి ఒక్కరూ పాలకవర్గం నాయకత్వంలో యువకులు పని చేయాల్సిందే. మనది గొప్ప ప్రజా స్వామిక దేశం. అందులో ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మేలు చేయడానికి వారికి పాలకవర్గంలో చోటు కల్పించడానికి అవకాశం కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లోసుగులను సవరణలు చేసుకుంటూ ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతా వరణం కల్పించి.. నేటికి ఇంత సాంకేతిక అభివృద్ధి గావించిన పేద, దళిత వర్గాలకు చెందిన పాలకవర్గం లోనికి రానివ్వకుండా జాగ్రత్తలు వహిస్తూ అల్ప సంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కుల ప్రాతిపదికన సమాజం లోని పేదరికం విభిన్న కులాల్లో చదువుకున్న మేధావులు రాజ్యాం గాన్ని అర్థం చేసుకుని తమ హక్కుల సాధనకై తమ ప్రజలను చైతన్య పరుస్తూ ముందడుగు వరుసలో విభజించి - పాలించు అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగా చీల్చి అనేకృతకు పాల్పడుతూ నామమాత్రపు అరకొర అవకాశాలు కల్పిస్తూ ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజం లేక పోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నిక అవుతున్నారు తప్ప ! తమ ప్రజల కోసం చేయెలని అనుకున్నా పనులు చేయలేని పరిస్థితిలు అనడంలో ఎలాంటి వాస్తవం లేదు. రాజకీయ,విద్యా, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో నెలకొందన్నారు. కానీ నేడు పుట్టి పెరిగిన నేపథ్యంలోమొదటగా తమ కుటుంబా లను ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తుంది. ప్రస్తుతం నెలకొంటున్న పరిమాణాల దృష్ట్యా రాజకీయంగా ఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజం లేక పోలేదు. సమాజంలోని మహిళలకు రాజ్యాంగ పరంగా 33 శాతం రిజర్వేషన్ కలిగి ఉన్నది. గత కొంతకాలంగా పురుషులకు సరి సమా నంగా అన్ని రకాల కార్యకలాపాల్లో పాల్గొంటూ తమకు ఎవరూ సాటి లేరులి అని నిరూపిస్తూ చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాడుతూ వస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ మహిళల పెత్తనం, అధికారం పురుషులు చూసుకుంటున్నారు. రాజ్యాంగ పరంగా మహిళలు ఎన్నికైన వారిని అడ్డం పెట్టుకుని మగవారి అధికారం చెలాయిస్తూ రాజకీయంగా ఎదగనివ్వకుండా లేదు అని అనడంలో ఎలాంటి అబద్ధం లేదు. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ప్రస్తుతం అధిక శాతం కుటుంబంలోని మహిళలు నిర్ణయమే శిరోధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని అనడంలో సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛ అవకాశం ఇస్తే వారి తెలివిని రుజువు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఒక మహిళా శక్తి ఏమిటో నిరూపించ లేదా ? అలాంటిది ప్రస్తుతం రాజకీయ పట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. నిస్వార్థ పూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన హక్కులు విధులు గురించి పూర్తిస్థాయిలో తెలిసి ఉండాలి. సమాజంలోని ఎవరి జనాభా ఎంత ? వారు పొందే అవకాశాలెన్ని ? జరగాల్సిన అభివృద్ధి ఎంత ? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి ? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి ? ఎక్కడ అన్యాయం జరుగుతుంది ? పాలక పక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది ? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి ? ప్రతిపక్ష పాత్ర ఎలా ఉండాలి ? ప్రసార సాధనాలు పనితీరు ఎలాంటి ఉండాలి ? ప్రతి పౌరుడు బాధ్యతా యుతంగా ఎలా ప్రవర్తించాలి ? సమయానికి అనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి ? ఇలాంటి పలు రకాల పై అంశాల పట్ల ప్రతి పౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే రాజ్యాంగం పట్ల, సామాజిక పట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు పాఠశాల విద్య నుండి వయస్సుకు తగిన ట్లుగా ప్రతి తరగతిలో ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింప జేసే విధంగా బోధన కొనసాగాలి. అలాగే ప్రసార సాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. విద్యా వంతులు, పట్టణ ప్రాంత యువత ఆయుధంగా ఉపయోగించారు. మీడియా, సామాజిక మాధ్యమం మధ్యతరగతి ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయటంలో ప్రముఖపాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ గతిని నిర్దేశించాలని మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్‌కలాం చెప్పేవారు. సమాజానికి చోదకశక్తి యువతరమే. యువత సామాజిక స్పృహ పెంచు కోవాలి. సమాజంలోని అధిక శాతంలో చదువుకున్న యువత ఉన్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ సౌకర్యం ఉంది. ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం కలిగేలా ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చు పెట్టే విధానానికి స్వస్తి పలకాలి. అరచేతిలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెసులుబాటు ఉన్నది. ప్రతి గ్రామం నుండి యువత గల్లికో లీడర్ గా ఉంటూ రాజకీయ నాయకులకు అనుచరులుగా మారుతు న్నారు. కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ ఒకరిపై మరొకరు పగలు, ప్రతికారాలు ఏర్పరచుకుంటున్నారు.

# హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- వనం-మనం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి





**రాయచోటి - సూర్యా వాస్తవం:** హరితాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ప్రధానో పాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం ఉపాధ్యా యులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భూమండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ప్రకృతి పరి రక్షణకు సంబంధించిన పాటలను విద్యార్థులతో పాడించడం జరిగిందన్నారు. చివరగా ఆంధ్ర ప్రదేశ్ ను పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా మంటూ" మన మహోత్సవం" ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యా యులు విజయ భాస్కర్, జోసెఫ్, నబిరసూల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 7391 మందికి పింఛన్ల పంపిణీ

**- 3కోట్ల10 లక్షల 8వేలు - ఎంపీడీవో జి. శివప్రసాద్**



**దువ్వూరు- సూర్య వాస్తవం :** దువ్వూరు మండల పరిధిలోని 15 సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాలలో 7,391 మందికి పింఛన్లు పంపిణీ చేసున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పింఛన్ సొమ్ము మొత్తం 3కోట్ల10 లక్షల 8వేల రూపా యలు మంజూరైనట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో శివప్రసాద్ తన కార్యాలయంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు 31వ తేదీన నేడు ఉదయం ఐదు గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయునట్లు తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు సచివాలయ సిబ్బంది. నేడు శనివారం ఉదయం 5 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిపారు.శుక్రవారం నగదును డ్రా చేసి సచివాలయ సిబ్బందికి అందించినట్లు ఆయన తెలిపారు. మండలం లోని 23 గ్రామపంచాయతీలో గాను 7,391మంది పింఛన్ దారులు ఉన్నారని ఆయన తెలిపారు. నేడు పింఛన్ తీసుకొని వారు రెండవ తేదీ సోమవారం కూడా ఇస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది పింఛన్లు అంద జేస్తారని ఎంపీడీవో తెలిపారు. పింఛన్ పంపిణీలో ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



# ఘనంగా షిర్డీసాయి మందిరంలో వరలక్ష్మి పూజలు

**వీరబల్లి- సూర్య వాస్తవం:** శ్రావణ మాసంలో వచ్చే శుక్ర వారాలకు ఎంతో విశిష్టత ఉండటంతో హిందు సాంప్రదాయం ప్రకారం వీరబల్లిలో ఉన్న షిర్డీసాయి బాబామందిరంలో మహిళలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సామూహికంగా వ్రత క్రతువుల్లో పాల్గొని అమ్మ వారికి పంచామృత అభిషేకాలు, సహస్రనా మార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తు లకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, పోలు దర్మారెడ్డి, క్రిష్ణారెడ్డి, నాగమల్ రెడ్డి, గుప్తా, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను ఎంచుకోండి ..
# నైపుణ్యాన్ని పెంపొందించుకోండి..

- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..
- విద్యార్థినులకు హితబోధ చేసిన చిత్తూరు ఎంపీ
- సెంట్రల్ యూనివర్సిటీ, బి.సి హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్న ప్రసాదరావు




**చిత్తూరు, సూర్యా వాస్తవం, ఆగస్టు 30 :** ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థినులు లక్ష్యాలను ఎంచుకొని, నైపుణ్యాన్ని పెంపొందించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచిం చారు. చిత్తూరులోని సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో శుక్రవారం ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆ కళాశాల ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ప్రారంభించారు. అంతకు ముందు కళాశాలకు చేరుకున్న చిత్తూరు ఎంపీకి కళాశాల ఫౌడర్ ఎన్.పి.యస్ వెంకటేశ్వర చౌదరితో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు.. ఘన స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., వారితో కలిసి శ్రీ సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాదరావు కి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ కళాశాల అభివృద్ధిని ఎంపీ కి తెలియజేశారు. అలాగే బుందేల్ ఖండ్ తరహాలో శ్రీ సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళా శాలను వృద్ధి చేసేందుకు చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులకు సంబంధించి బీసీ హాస్టల్ ను కళాశాల ప్రాం గణంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా చిత్తూరు కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, చిత్తూరు పార్లమెంటు ను విద్యా హబ్ గా తీర్చి దిద్దాలని, విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .., దీనికి సంబం ధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా తన విన్నపాన్ని మన్నించి, యూనివర్సిటీ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. బిసి హాస్టల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాద నలను సిద్ధం చేసి పంపితే తప్పకుండా హాస్టల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యా ర్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆకర్షణకు లోనుకాకుండా.. క్రమ శిక్షణతో విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ప్రసాదరావు సూచించారు. ప్రస్తుత ఆధు నిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిందని, దీన్ని అందిపుచ్చుకొని.., తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. అందు బాటులో ఉన్న అన్ని వనరులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. అప్పుడే ఏ రంగంలోనైనా రాణించేందుకు వీలవుతుందని,నారీ శక్తిని చాటేందుకు దోహదపడుతుందని చిత్తూరు ఎంపీ వివరించారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలి...
- వన మహోత్సవ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు




**చిత్తూరు – సూర్యవాస్తవం :** ప్రపంచానికి పొంచి ఉన్న ముప్పులలో కాలుష్యం ఒకటని.., ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలని ఆయన సూచిం చారు. చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్‌లో ఘనంగా జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అంతకు ముందు చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్‌కు చేరుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు చిత్తూరు అటవీ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అధికారు లతో కలిసి మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన వనం మహోత్సవ సమా వేశంలో ఆయన మాట్లా డారు. మానవ మనుగడ అడవుల నుంచే.. ప్రారంభ మైందని తెలిపారు. అటువంటి అడవులు రోజు రోజుకు కుచించుకపోతున్నాయని, పచ్చదనం కను మరుగవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మనుషుల సంఖ్య పెరుగు తోందని, అడవుల సంఖ్య తగ్గుతోందని.., ఫలితంగా పర్యా వరణానికి ముప్పువాటిల్లుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని, అంతరిస్తున్న అటవీ సంపదను సంరక్షించడంలో అటవీశాఖ అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ప్రపంచాన్ని భయపెడుతున్న కాలుష్య కోరల నుంచి ఆధునిక సమాజాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ, ప్రకృతి పరిరక్షణ తమందరి బాధ్యతగా పరిగణిం చాలని ప్రసాద రావు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా వన మహోత్సవం

- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్
- మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత యువతరానిదే
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**కుప్పం – సూర్యవాస్తవం, ఆగస్టు 30**
కులమతాలకు అతీతంగా ప్రజలందరూ వన మహో త్సవాన్ని జరుపుకోవాలని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నడుమూరు సమీపంలోని అటవీశాఖ క్షేత్రంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమా నికి ముఖ్య అతిథులుగా టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వనమహోత్సవ నేపథ్యాన్ని తెలియజేస్తూ అటవీ శాఖ అధికారులు గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శను కలెక్టర్ ఎమ్మెల్సీలు తిలకించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు వాడే ఆయుధాలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. వాటి పనితీరును జిల్లా అటవీ శాఖాధికారి చింతా చైతన్య కుమార్ రెడ్డి ఎమ్మెల్సీకి వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ అం దరికీ వన మహెూత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క విషయంలోనూ ఒక విజన్‌తో ముందుకు వెళు _తున్నారన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా ప్రజల భాగ స్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలం అని నమ్మిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని అన్నారు. చంద్రబాబు గతంలో శ్రమదానం, జన్మభూమి అనే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారని, శ్రమదానం, జన్మభూమి కార్య క్రమాల ద్వారా గ్రామాలలో అనేక అద్భుతాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ సహకారంతో మన గ్రామాన్ని బాగు చేసుకోవాలన్న బాధ్యత ప్రతి పౌరుడికి రావాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే అంశాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరిత ఆంధ్ర ప్రదేశ్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారమైన మొక్కలను నాటే బాధ్యత నేటి యువ తరంపై ఉందన్నారు. ప్రాణం విలువ తెలిసిన వారికి మొక్కలను, చెట్లను నరికే హక్కు లేదన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కలెక్టర్లు వనరక్షణ క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారులు సుమన్, సిసిఎఫ్ నాగేశ్వరరావు, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర సమన్వయ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు నేతలు సత్యేంద్ర శేఖర్, అటవీ శాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే
# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
### - నగర కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు– సూర్యా వాస్తవం, ఆగస్టు 30 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒకరోజు ముందుగా శనివారం పంపిణీ చేయనున్నామని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు నగర కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో అన్ని వార్డుల్లో శనివారం రోజే వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేయాలన్నారు. సూపర్వైజర్ అధికారులు, వార్డు కార్యదర్శులు సమన్వ యంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయ డానికి కృషి చేయాలన్నారు. శనివారం ఉదయమే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ సొమ్ములను అందించాలన్నారు. శుక్రవారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ ద్వారా సూపర్వైజర్ అధికారులు, వార్డు కార్యదర్శులతో సమీక్షించి, మార్గనిర్దేశం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానం

**కుప్పం– సూర్యవాస్తవం, ఆగస్టు 30 :** స్థానిక కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్(వాణిజ్య శాస్త్రము (సిఏ), కంప్యూటర్ సైన్స్(నాన్ – శాంక్షన్ పోస్టులు) బాటని, గణిత శాస్త్రం (శాంక్షన్ పోస్టులు) పోస్టులకు దరఖా స్తులను ఆహ్వాని స్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మీ నారాయణ ఓ ప్రకటనలో తెలియజేశారు. సంబంధిత సబ్జెక్ట్ లలో ఎంకాం, ఎమ్మెస్సీ మ్యాథ్స్, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ లేదా యం.సి.ఎ లేదా ఎంటెక్ కంప్యూటర్స్, యంఎస్సీ బాటని సబ్జెక్టులలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. ఎ.పి సెట్, యూజిసి నెట్, పీహెచ్‌డి కల్గిన వారికి మొదట ప్రాధాన్యత ఇస్తామన్నారు. వీరికి డెమో నిర్వహించి విద్యార్థుల అభిప్రాయాన్ని సేకరించి మెరిట్ ప్రకారం నియామకాలను చేపడతామని తెలిపారు.ఆసక్తి కలవారు సెప్టెంబర్ 5 తేదిలోగా దరఖాస్తులను నేరుగా కళాశాలలో కానీ లేదా gdc.kuppam @gmail.comకు పంపవచ్చును. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9440044562, 99636 99446.

# నూతన జిల్లా ఆర్టిఐ అధ్యక్షులుగా జే.సురేంద్రబాబు, కార్యదర్శిగా వి.గోపి



**బంగారుపాలెం –సూర్యవాస్తవం, ఆగస్టు 30:** ఉమ్మడి తిరుపతి జిల్లా లో సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ సమాచార హక్కు చట్ట ప్రజా రక్షణ బేరి కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం తిరుపతి నందు ఓ హెూటల్ లో జరిగిన సమావేశంలో శుక్రవారం జాతీయ అధ్యక్షులు కంచర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రాల నుండి దాదాపు 40 మంది దాకా హాజరయ్యారు. నూతన జిల్లా కమిటీ నుండి ఆయా జిల్లాలకు సంబంధించి అధ్యక్షులు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఇదే తరహాలో చిత్తూరు నుండి ఆర్టిఏ జిల్లా అధ్యక్షులుగా బంగారు పాల్యం మండలం తగ్గ వారి పల్లె పంచాయతీకి చెందిన జె. సురేంద్రబాబు, కార్యదర్శిగా కరిడి వారి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన వి. గోపి, ట్రెజరర్ గా కాటప్ప గారి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన పి చిరంజీవి,ని జాతీయ అధ్యక్షులు కంచర్ల సురేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కంచర్ల సురేష్ మాట్లాడుతూ, ఆర్టిఏ చట్టం 2005 ప్రకారం ఏ ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులకు న్యాయం జరగకపోయినా, వాటిపై న్యాయపోరాటం చేయడం కోసమే 2005లో దీనిపై ఆర్టిఐ ఆక్ట్ తీసుకురావడం జరిగిందన్నారు. ఎటువంటి సమ స్యకైనా ఆర్టిఐ ఇకపై ముందుం టుందని న్యాయం జరగకపోతే దేనికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, దీనిపై ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, అవగాహన పెంచు కోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి సురేష్, ఉమ్మడి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# బైకును ఢీకొన్న ప్రైవేట్ బస్సు..
### - ఒకరు మృతి



**చిత్తూరు, సూర్యవాస్తవం, ఆగస్టు 30 :** చిత్తూరు గిరింపేట కూడలిలో దారుణం.. ప్రైవేట్ బస్సు బ్రేక్ ఫెయిల్యూర్ కావడంతో.. రెండు ఆటోల పాటు బైకును ఢీకొన్న ప్రైవేట్ బస్సు.. బైక్ పై వస్తున్న వ్యక్తి మృతి చెందాడు. మృతుడి పేరు గణపతి, వయసు 50 సంవత్సరాలు. గుడిపాల మండలం, చుక్కావారి పల్లి గ్రామమని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## కృష్ణమ్మ ఉగ్రరూపం..!
## శ్రీశైలం, సాగర్ డ్యామ్ గేట్ల ఎత్తివేత



**విజయవాడ-సూర్య వాస్తవం, ప్రత్యేక ప్రతినిధి:** భారీ వర్షాలతో మరోసారి పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ వాగులను, వంకలను ముంచెత్తుతోంది. నిండుకుండల్లా శ్రీశైలం, సాగర్ జలాశయాలు కళ,కళలాడుతున్నాయి. దాంతో గరిష్ఠ స్థాయికి నీటిమట్టాలు చేరుకున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువన ఉన్న కర్ణాటకలో కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కృష్ణమ్మ మరోసారి పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం డ్యామ్ మొత్తం 10 గేట్లను అధికారులు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు నేరుగా నాగార్జునసాగర్ కు చేరుతోంది. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ కు ఇన్ ఫ్లో 2,86,434 క్యూసెక్కులుగా ఉండగా... ఔట్ ఫ్లో 3,48,235 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 884.80 అడుగులుగా ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా... ప్రస్తుత నీటి నిల్వ 214.3637 టీఎంసీలుగా ఉంది. కుడిగట్టు, ఎడమగట్టు రెండు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. మరోవైపు శ్రీశైలం నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో నాగార్జునసాగర్ కూడా నిండుకుండలా మారింది. అధికారులు 20 గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ గేట్లను ఎత్తవేయడంతో... ఆ సుందర దృశ్యాలను వీక్షించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

## చంద్రబాబు శ్రీరంగనీతులు
### - మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ-సూర్యవాస్తవం:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరడంపై ఆయన గట్టిగా స్పందించారు. చంద్రబాబు అవకాశ వాద రాజకీయలు చేస్తున్నారని మండి పడ్డారు.టీడీపీలో చేరేందుకు నాయకులు రాజీనామాలు చేయాలని చంద్రబాబు నీతి వ్యాఖ్యలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో తమ పార్టీకి చెందిన 24 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నారని గుర్తు చేశారు. అప్పుడు ఎంత మందితో రాజీనామా చేయించారని ప్రశ్నించారు. ఏలూరు, విశాఖలో వైసీపీ కార్పొరేటర్లు, మేయర్లు టీడీపీలో చేరారని, మరి వారి సంగతేందని నిల దీశారు. వాళ్లంతా ఏ పార్టీ గుర్తుపై గెలిచారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారే వారి కరెక్టర్లను పరిశీస్తామని చంద్రబాబు చెప్పడం విడ్డూరమని మండిపడ్డారు. కాంగ్రెస్ తో చేతులు కలిపి జగన్ పై తప్పుడు కేసులు పెట్టించి జైలు పాలు చేశారని ఆరోపించారు.

## ప్రజా పింఛన్ల పంపిణీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



**రాజంపేట టౌన్ - సూర్య వాస్తవం:** ప్రజా పింఛన్ల పంపిణీ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి అనిరాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి సుగావాసి బాల సుబ్రమణ్యం తెలిపారు. ఆగష్టు 31 వ తేదీన జరిగే ప్రజా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలి. మండలటౌన్ పార్టీ అధ్యక్షులు డివిజన్, వార్డుఅధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్చార్జ్లుఅన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయాలి. స్థానిక ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇన్చార్జ్లు తమ నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా కనీసం 10 గ్రామాలువార్డులలో లబ్ధిదా రులకు పెన్షన్లను పంపిణీ చేసి మీడియాలో పోస్ట్ చేయాలి. ఆగష్టు 31వ తేదీ శనివారం మొత్తం నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపైనే ఉండాలన్నారు.

### ఘనంగా నందమూరి బాలకృష్ణ
## సినీ రంగ స్వర్ణోత్సవ సంబరాలు



**హిందూపురం-సూర్య వాస్తవం:** బాలయ్య బాబు 50 వసంతాల సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు సినీ రంగంలో నటుడుగా నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని హిందూపురం తెలుగు తమ్ముళ్లు నందమూరి అభిమానులు ఘనంగా వేడుకులు జరుపుకున్నారు తొలుత ఎమ్మెల్యే కార్యాలయం నందు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సినీ నటుడు గా నందమూరి బాలకృష్ణ హీరోగా విభిన్న పాత్రలు పోషించారు. తాను నటించిన పాత్రలకు ప్రాణం పోసి నటనలోనే జీవించే నటనా చాతుర్యం బాలయ్య బాబు స్వంతం అన్నారు. అందుకే ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా లక్షల్లో అభిమానులు ఉన్నారన్నారు. 50 సంవత్సరాల ప్రస్థానంలో బాలయ్య బాబు బాల నటుడు నుండి ఇప్పటి వరకు అనేక జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో నటించి సినీరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించారని అందుకే ఆయన తండ్రి నందమూరి తారక రామారావు తగ్గ తనయుడిగా సినీరంగంలో పేరు తెచ్చుకోవడం అందరికి గర్వకారణం అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు ఆర్ ఎం ఎస్ షఫీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి నందమూరి బాలకృష్ణ చిత్రపటానికి పలాభిషేకం చేశారు అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు ఢీఈ రమేష్ కుమార్ నాయకులు నాగరాజు రాష్ట్ర కార్యదర్శులు రామంజినమ్మ పరిమళ తెలుగుదేశం పార్టీ నాయకులు అశ్వర్త రెడ్డి భాస్కర్ అమర్నాత్ భేవనహల్లి ఆనంద్ వెంకటరమణ అజ్మతుల్లా రవి నాయుడు నబి రసూల్ దేశాయ్ నజీర్ అహ్మద్ మురళి నాగేంద్రమ్మ వెంకటలక్ష్మి అరుణమ్మ మల్లికార్జున శ్రీధర్ కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** క్రమశిక్షణతో విద్యనభ్యసించి అత్యున్నత స్థాయికి ఎదగాలని టూ టౌన్ సి.ఐ యుగంధర్ సూచించారు. శుక్రవారం ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సిఐ యుగంధర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదు వుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 100, రహదారి భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అగస్త్యేశ్వరాలయ అర్చకులు, సిబ్బంది అన్నారు. శుక్రవారం పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రభుత్వ, దేవదాయ ధర్మదాయ శాఖల ఆదేశాల మేరకు వన మహోత్సవ సందర్భంగా దేవాలయ ప్రాంగణములో అర్చకులు, ఆలయ సిబ్బందిచే మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మొక్క నాటి, వాటిని సంరక్షిం చాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో శైవాగమ వేదపాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ శర్మ. ఆలయ కమిటీ ఎఫిషియో మెంబరు మహేశ్వరశర్మ. అర్చకుడు ఉదయ్ భాస్కర్, రికార్డు అసిస్టెంట్లు శివప్రసాద్, మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## 'మూల'కు జానపద సాహిత్య పురస్కారం



**మైదుకూరు - సూర్య వాస్తవం, ఆగష్టు 30:** జానపద సాహిత్య పరిషత్ హైదరాబాద్ వారు గత 50 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వార్షికోత్సవాల్లో భాగంగా 20 24 సెప్టెంబర్ రెండవ తేదీన హైదరాబాద్ కూకట్ పల్లి కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయంలో జరుగు కార్య క్రమంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డికి 'జానపద సాహిత్య పురస్కారాన్ని 'ఇస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ సి వసుంధరా రెడ్డి ప్రకటన చేసినట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తెలియజేశారు. కవిగా, రచయితగా, సాహిత్య విమర్శకునిగా, నాటక కర్తగా, నటునిగా, నాటక ప్రయోక్తగా 'మూల' సాహిత్య నాటక రంగాలకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించడం ఎంతో అభినందనీయమని, హర్షనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, గౌరవ సలహాదారులు డాక్టర్ నరాల రామారెడ్డి,డాక్టర్ పి సంజీవమ్మ,అలపర్తి పిచ్చయ్య చౌదరి,షేక్ అబ్దుల్ సత్తార్ పైజీ ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమిరెడ్డి స్వరూపారాణి, షేక్ షబ్బీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వెంకట సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్ర శేఖర రెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబులు తమ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నంది రెడ్డి మానసకు 86 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం



**మైదుకూరు- సూర్య వాస్తవం:** మైదుకూరు పట్టణ సమీపంలోని సర్వేపల్లి గ్రామం కు చెందిన రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నంది రెడ్డి నాగ శివారెడ్డి రెండవ కుమార్తె నంది రెడ్డి మానస ఒక ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో 86 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా నాగశివారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసిందని చెప్పారు. చదువుతున్న సమ యంలోనే భారీ వేతనంతో కూడిన ఉద్యోగం లభించడం సంతోషదాయకంగా ఉందన్నారు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, పట్టణ ప్రజలు మానసకు ఉద్యోగం రావడం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏఐఎస్ఎఫ్ మహాసభలు జయప్రదం చేయండి
### - ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్




**పామిడి- సూర్యవాస్తవం :** పామిడి అఖిల భారత విద్యార్థి సమాఖ్య అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలు సెప్టెంబర్ 19 20వ తేదీలలో కళ్యాణ్ దుర్గం పట్టణంలో నిర్వహించ బోతున్నామని ఈ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్నటు వంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పరాయి వలస వాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ వారి ఆశయాల సాధన కోసం ఏర్పడినటువంటి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు కళ్యాణదుర్గం పట్టణంలో సెప్టెంబర్ 19 20వ తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )